# 22

# 1 యోహాను:

# నిత్య జీవం నిశ్చయం

### శీర్షిక

మొదటి యోహాను పత్రిక రచయిత పేరున పిలువబడింది, అపొస్తలుడైన యోహాను. రచనలో అతడు తన్ను గుర్తింపజేసికోలేదు, కాని యోహాను శిష్యులలో, పాలికార్పు, పేపియస్ అనే యిద్దరు ఈ రచననుండి కోట్ చేసి, వారు దాన్ని యోహానుకు ఆరోపించారు.

### పూర్వ చరిత్ర

సువార్త రచన వ్రాసిన కొద్ది కాలంలోనే యోహాను 1, 2, మరియు 3 యోహాను పత్రికలను వ్రాసియుండవచ్చు. క్రీస్తునందు విశ్వాసాన్ని పుట్టించడానికి (లేక బలపరచ డానికి) యేసు జీవితాన్ని గూర్చి అతడు వ్రాశాడు (యోహాను 20:31). విశ్వాసుల సంతోషము "పరిపూర్ణమగునట్లు" విశ్వాసమందు వారు పరిపూర్ణులయ్యేలా సహాయపడ డానికి అతడు 1 యోహాను పత్రికను వ్రాశాడు (1:4; 5:13).

యోహాను సువార్తలో కీలకమైన పదం "నమ్ముట"; 1 యోహాను పత్రికలో కీలకమైన పదం "ఎరుగుట." "ఎరుగుట" మరియు దానికి సంబంధిత రూపాలు ఈ రచనలో 30నుండి 40 సార్లువరకు కన్పిస్తాయి. నొక్కి పలికింది నమ్మికగల నిశ్చయత మీద.

"ఎరుగుట" అంటూ యోహాను మానక ఉపయోగించే పదం మాటల మీద ఆట. "ఎరుగుట" అనేదానికి గ్రీకు పదం *gnosis*. మరియు యోహాను తన దినాల్లోని జ్ఞానతత్వ వాదులతో పోరాడుతున్నాడు. జ్ఞానతత్వవాదులు తమకు ప్రత్యేకమైన తెలివియున్నట్టు చెప్పుకున్నారు (యోహాను: "క్రీస్తు, దేవుని కుమారుడు" మరియు కొలొస్సయులకు: "సమస్తానికి క్రీస్తు చాలు" అనే వ్యాసాల నోట్సు చూడు).

జ్ఞానతత్వవాదు (Gnostics)ల్లో పలు రకాలున్నారు, కాని అందరు పదార్థం చెడ్డది అని అన్నారు. అది వారికి నరావతారాన్ని గూర్చిన వింత దృష్టిని కలిగించింది. నిజమైన క్రీస్తు యేసు అనే మనిషిని స్వాధీనంలో ఉంచుకొని సిలువ మరణానికి ముందు అతనిని విడిచి వెళ్లిపోయాడు అని (వదలిపోయాడు) ఒక గుంపు నమ్ముతుంది. క్రీస్తుకు మిథ్యా శరీరముంది, అది శ్రమపడుటకు ప్రత్యక్షమైంది అని మరొక గుంపు అంటుంది. 1 యోహానులో, సువార్త రచనలోవలెనే, క్రీస్తు శరీరధారియైనట్టు అపొస్తలుడు నొక్కి చెప్పాడు (4:2, 3; 2 యోహాను 7 చూడు).

పదార్థము చెడ్డది అనే భావన పాపాన్ని గూర్చి ఈ అబద్ధ బోధకులకు వింతైన దృక్పథాన్ని యిచ్చింది. కొందరు ఒక చివరకు వెళ్లిపోయి తమకు వినోదం కలిగించే

ప్రతిదానిని తమ జీవితాల్లోనుండి తొలగించుకున్నారు (కొలొస్సయులకు 2:21 గమనించు). ఏదియెలాగున్నా, ఎక్కువమంది దానికి వ్యతిరేకమైన చివరకు వెళ్లి శరీర కార్యములు ఆత్మను బాధించవు అని అంటారు. అందువలన, దేవునికి లోబడియుండి (2:4) భక్తిగల జీవితాలను జీవించాలని యోహాను నొక్కి చెప్పాడు (3:10).

ఆత్మ సంబంధమైన పిల్లలకు వృద్ధుడైన క్రైస్తవునినుండి యిది యొక బలమైన ఉత్తరం. ఈ రచన ప్రేమతో నింపబడింది. (ఇందులో ఉన్న అయిదు అధ్యాయాలలో ఆ పదం 50 కంటె ఎక్కువ సార్లు ఉపయోగించబడింది), అది చాలా నేరుగా కూడ ఉంది. ఆసియాలోని సంఘాల మధ్య ప్రసరణ అగుటకు అది ఉద్దేశింపబడియుండవచ్చు. అది వ్రాయబడిన స్థలం ఎఫెసు అయ్యుండవచ్చు; కాలం క్రీ.శ. 90 ప్రాంతం. (యోహాను: "క్రీస్తు, దేవుని కుమారుడు" అనే వ్యాసపు నోట్సు చూడు.) హింసలో సహింపు కలిగి ఉండడాన్ని గూర్చి ప్రస్తావించబడినందున, క్రీ.శ. 94-95లో డొమిషియన్ క్రింద హింస చెలరేగక ముందు కాలంలో ఇది వ్రాయబడియుండవచ్చు.

**అవుట్‌లైన్: నిత్య జీవం నిశ్చయం (5:13)**

పరిచయం (1:1-4).

I. వెలుగులో నడచుట ద్వారా నిశ్చయం (1:5-2:29).
   A. దేవుడు వెలుగైయున్నాడు (1:5-7; 2:8-11 గమనించు).
   B. నొక్కి చెప్పింది దేనిమీదనంటే:
      1. ఆజ్ఞలు (2:3-8).
      2. మెప్పులు (2:12-14).

II. ప్రేమయందు నిలిచియుండుట ద్వారా నిశ్చయం (3; 4).
   A. అనుభవపూర్వకమైన ప్రేమ (3:11నుండి.).
   B. పరిపూర్ణమైన ప్రేమ (4:7నుండి.); దేవుని ప్రేమ (4:8, 16).

III. విశ్వాసాన్ని అభ్యసించుట ద్వారా నిశ్చయత (5:1-12).

ముగింపు: జీవితపు నిశ్చయతలు (5:13-20).

**1 యోహాను పత్రికనుండి పాఠాలు**

దేవుని బిడ్డలంగా, మనం ఎన్నడు స్వయం సంతృప్తులం కాకూడదు (1 కొరింథీయులకు 10:12), కాని మనం నమ్మిక కలిగినవారముగా ఉండాలి - అహములో కాదు, దేవుని కృపలో. "నా కొరకు నీతి కిరీటముంచబడియుంది. ఆ దినమున … అది నాకు అనుగ్రహింపబడుతుంది" అని పౌలు అన్నాడు (2 తిమోతి 4:8).

"అయితే మనం వెలుగులో నడిచినయెడల ... యేసు రక్తము మన ప్రతి పాపమునుండి మనలను పవిత్రులనుగా చేయును" అని మనం నమ్మిక కలిగియుండవచ్చు (1:7). "వెలుగులో నడవడమంటే" సంపూర్ణులంగా బ్రదకడమని అర్థం కాదు (ఆలాగైతే కడగబడడానికి మన యొద్ద పాపమేమీ ఉండదు). అయితే, అది *జీవిత శైలిని* గూర్చి, ప్రభువునకు లోబడాలనే హృదయపు స్థితిని గూర్చి సూచిస్తుంది.

మనస్సాక్షి సున్నితంగా ఉంటే, మనం కొన్నిసార్లు దోషాన్ని ఫీలౌతూ ఉంటాం. కాని చట్ట ప్రకారం, తన యెదుట మనం నమ్మికగలవారంగా ఉండాలనేది దేవుని కోర్కె (21 వ.). మన వాంఛ ఆయనను ఆనందింపజేయాలి అనేదైయుంటే, "[కృపయు కనికరముగల] దేవుడు మన హృదయాల కంటె అధికుడని గుర్తించుకొనడం ప్రాముఖ్యం" (3:20). పరలోక ప్రయాణాన్ని మనం *ఆనందించా*లనేది దేవుని కోర్కె!

---

## మనం పాపం చేసినప్పుడు (1 యోహాను 1:5-2:3)

క్రైస్తవులు పాపం చేస్తారు (1:8, 10). పాపమంటే ఏమిటి? 1 యోహాను 2:16; 3:4; 5:17ల్లో యోహాను మనకు తెలియజేస్తాడు. వారు యికనెన్నడు పాపం చేయలేదని చెప్పుకుంటారు. వారు పాపాన్ని రోగం, సమాజ వ్యతిరేకత, తప్పులు, మానసిక సమస్యలు అని అంటారే కాని **పాపం** కాదంటారు. మనం పాపం చేస్తామా అనేది ప్రశ్న కాదు, కాని దానితో మనం ఎలా వ్యవహరిస్తామనేదే ప్రశ్న (రోమా 3:23; 6:23). సాతాను మనం *నిరాశపరులుగాను* ("నేను ప్రయత్నించటంలో అవసరం లేదు") లేక *నిరాసక్తత గలవారుగాను* ("నేను చేసినదేదీ అంత చెడ్డది కాదు") ఉండాలని కోరుకుంటుంది. యోహాను నిరాసక్తులను (2:1) మరియు నిరాశపరులను (1:4) గూర్చి తెలిపాడు.

*మనం పాపం చేసినప్పుడు*, మూడు సంగతులను జ్ఞాపకం చేసికోవాలి:

I. గుర్తుంచుకో: క్రీస్తు రక్తము కడుగుతునే ఉంటుంది (1:7).

   A. క్రీస్తు రక్తంచే మన పాపాలు కడిగివేయబడతాయని అనేకులు గ్రహిస్తారు (హెబ్రీయులకు 9:22; 10:4, 10; ప్రకటన 1:5). క్రీస్తులోనికి బాప్తిస్మం పొందినప్పుడు ఆయన రక్తంతో మనం సంబంధం కలిగియుంటాం (రోమా 6:3-6). మన పాపాలు కడిగివేయబడ్డాయని ఎరగడం ఎంత అద్భుతమైనది (అపొస్తలుల కార్యములు 22:16)! ఏదియెలాగున్నా, క్రీస్తు రక్తము మనలను *కడుగుతూ ఉండే* ఆశ్చర్యకరమైన క్షమాపణా భావాన్ని కొందరు గ్రహింపరు: 1:7 వర్తమాన కాలాన్ని వాడి, అది *కొనసాగింపబడే కార్యంగా* సూచిస్తుంది!

   B. అక్కడ ఒక షరత్తు ఉంది: "మనము వెలుగులో నడిచినయెడల" (7 వ.). దానికి అర్థమేమి?

      1. "దేవుడు వెలుగైయున్నాడు" (1:5; కీర్తనలు 27:1 చూడు);

మనం దేవునితో నడవాలి. యేసు కూడ వెలుగే (యోహాను 1:5–9; 8:12); మనం యేసుతో నడువవలసి ఉంటుంది. వెలుగు దేవుని వాక్యమునుండి వస్తుంది (కీర్తనలు 119:105, 130). మనం బైబిలు ప్రకారం నడువవలసియుంది (ఆమోసు 3:3 గమనించు).

2. "నడక" అనేది మనం జీవించే *జీవిత విధానాన్ని* సూచిస్తుంది. నేడు మనం ఉపయోగించే పదం *"జీవన శైలి."* మన సామర్థ్యం మేరకు దేవుని వాక్య వెలుగులో నడుచుకొనడాన్ని దేవుడు కోరుతున్నాడు (2 తిమోతి 2:15ఎ; హెబ్రీయులకు 11:6; ఫిలిప్పీయులకు 3:13, 14). మనం పరిపూర్ణులమైయుండం, కాని మనం తొట్రుపడినప్పుడు, మనం లేచి ముందుకు సాగాలి. రక్తం మానక మనలను కడుగుతూ ఉంటుంది!

II. గుర్తుంచుకో: మన పాపములను క్షమించుటకు దేవుడు నమ్మదగినవాడు (1:9).

A. ముందు వాగ్దానం కంటె యిది మరొకదానిని నొక్కి పలుకుతుంది. "నేను క్షమింపబడ్డానని నాకెలా తెలుసు?" అని ఎవరైనా అడుగవచ్చు. *దేవుడు నమ్మదగినవాడును నీతిమంతుడునైయున్నాడు!*

1. దేవుడు *నమ్మదగినవాడు;* గనుక నీవు ఆయన్ను నమ్మవచ్చు (1:7).
2. దేవుడు *నీతిమంతుడు;* ఆయన న్యాయవంతుడు. యేసు మన పాపముల నిమిత్తము చనిపోయినప్పుడు, దేవుని న్యాయము సంతృప్తిపరచబడింది. ("శాంతికరమై యున్నాడు" అంటే అర్థం అదే; 2:2.) దేవుడు సంపూర్ణమైన న్యాయంతో మన పాపాలు క్షమిస్తాడు! (క్షమాపణను గూర్చి చింతించే క్రైస్తవుడు, యేసు మరణము చాలును అనే విషయాన్ని సందేహిస్తాడు!)

B. అక్కడ ఒక షరత్తు ఉంది: "మనము మన పాపములను ఒప్పుకొనినయెడల" (9 వ.). ప్రజలు పాపములనుండి దాచుకొనడానికి, మరచిపోడానికి, సాకులు వెదకడానికి, పారిపోడానికి ప్రయత్నిస్తారు. వాటిని మనం ఒప్పుకోవాలని యోహాను అంటాడు (సామెతలు 28:13 గమనించు).

1. "ఒప్పుకొనుట" అని తర్జుమా చేయబడిన గ్రీకు పదానికి మనం పాపం చేశామని కేవలం అంగీకరించడమే కాదు; "అదే సంగతి చెప్పడం" – దేవునిలా అదే సంగతి చెప్పడం. పాపాన్ని దేవుడు చూచినట్టు చూడాలి, అది ఎంత భయంకరమైనదో గ్రహించి, ఆ పాపంనుండి తొలిగిపోవడానికి మనం చేయగలిగినదంతా

చేయాలి (అపొస్తలుల కార్యాలు 8:22; యాకోబు 5:16).

2. "సారీ" అని వేగంగా చెప్పి దానితో అది సరిపోయిందనేది యోహాను మాట్లాడడం లేదు. మొదటిగా, తానేమంటున్నాడంటే, వెలుగులో నడవడానికి కృషి చేయి, రెండవది, అలా చేయలేకపోయినప్పుడు హృదయం పగిలినవాడవైయుండు!

III. గుర్తుంచుకో: మనకొరకు తండ్రియొద్ద ఉత్తరవాది ఉన్నాడు (2:1).

A. శుద్ధీకరించబడడం, క్షమించబడడం అనే వాటిమీద యోహాను నొక్కి పలకడంనుండి, దేవుడు క్షమిస్తాడు గనుక పాపం చేస్తే ఫరవాలేదు అని కొందరు తలంచవచ్చు. 1వ వచనంలో యోహాను దీన్ని నిరాకరిస్తున్నాడు. ఇక్కడ గ్రీకులో వర్తమాన కాలం ఉపయోగించబడలేదు. కాని *aorist* ఉపయోగించబడింది. అంటే ఒక్కసారి జరిగే పనియే. "నీవు ఒక్క పాపం చేయడం కూడ నేను యిష్టపడను!" అని యోహాను అంటున్నాడు. మరోవైపు, మనం వెలుగులో నడుస్తున్నా (కొనసాగించే కార్యం), మనం పాపం చేస్తాం (ఒక్కసారి పాపం, పాప జీవిత విధానం కాదు). ఇక్కడ మూడవ ప్రోత్సాహం ఉంది: "మనకు ఉత్తరవాది ఉన్నారు."

1. "ఉత్తరవాది" "సహాయము చేయుటకు ప్రక్కకు పిలువబడినవాడు" అని అర్థమిచ్చే గ్రీకు పదంనుండి వచ్చింది. ఇది కోర్టులో డిఫెన్స్ లాయరుని సూచిస్తుంది.

2. యేసు మన పక్షంగా వాదిస్తారు (రోమా 8:34; హెబ్రీయులకు 4:15, 16)!

B. మరల ఒక షరత్తు ఉంది: "మనము ఆయన ఆజ్ఞలు గైకొనినట్లయితే" (2:3).

1. దేవునితో మన సంబంధం సరిగా ఉందని మనం ఎలా ఎరుగగలం? దేవుని చిత్తం జరిగించుటవలన (2:4, 5) – మన సామర్థ్యం మేరకు.

2. దేవుని చిత్తం జరిగించడంలో మన హృదయాలు కేంద్రీకృతమైయున్నాయా? బానిస లోబడాలి కాబట్టి లోబడతాడు; ఒక ఉద్యోగి తన అవసరతను బట్టి లోబడతాడు; పరిపక్వమైన దేవుని బిడ్డ కావాలని తన తండ్రికి లోబడతాడు.

ముగింపు

ఈ వాగ్దానాలు మనకు ఏ నమ్మికను యివ్వగలవు? దేవుని కొరకు జీవించాలని తమ్మును తాము అర్పించుకొనిన దేవుని పిల్లలకు మాత్రమే. నీవు నమ్మకమైన క్రైస్తవుడవేనా? నీవు అలా ఉండవలసియుంది!